www.vaarthavedhikasurya.com

PRGI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








| తెలంగాణ | శనివారం | 14 -02 -2026 | సంపుటి: 01 | సంచిక : 259 | పేజిలు : 08 | వెల :05/- | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి |
|---|---|---|---|---|---|---|---|
| Telangana | Saturday | 14 -02-2026 | Volume: 01 | Issue: 259 | Pages: 08 | Cost :05/ | Editor: POLOJU SRINIVASA CHARY |





# పురపోరులో 'హస్తం' జోరు..

- 70 కి పైగా మున్సిపల్ కాంగ్రెస్ కైవసం.
- 70 పీఠాలతో కాంగ్రెస్ జైత్రయాత్ర.
- 38 చోట్ల క్యాంపు రాజకీయాల ఉత్కంఠ!".
- కరీంనగర్‌లో కమలం వికాసం.
- గులాబీ పార్టీ, ఈసారి కేవలం 11 మున్సిపాలిటీలకే.
- ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈ నెల 16న (సోమవారం) ప్రమాణ స్వీకారం.




2 లో

హైదరాబాద్: తెలంగాణ పురపాలక ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన గాలిని చాటుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల ఓట్ల లెక్కింపు శు క్రవారం ఉత్కంఠగా సాగింది. ఆది నుంచి ఆధిక్యం ప్రదర్శించిన కాంగ్రెస్, మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని పట్టణ ఓటర్ల మద్దతును పొందింది.

## కరీంనగర్‌లో కమల వికాసం



- చరిత్ర సృష్టించిన బండి సంజయ్.
- బీజేపీ ఖాతాలో మేయర్ పీఠం.
- 66 డివిజన్లలో 33 స్థానాలు బీజేపీకి.
- ఎక్స్‌అఫీషియో ఓటుతో మేజిక్ ఫిగర్ పూర్తి.
- బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితం.

**కరీంనగర్, ఫిబ్రవరి13, (వార్త వేదిక సూర్య):**



2 లో

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగుతున్నప్పటికీ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం కమలం వికసించింది. మొత్తం 66 డివిజన్లలో జరిగిన పోటీలో భారతీయ జనతా పార్టీ 33 స్థానాలు గెలుచుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ 12, భారత రాష్ట్ర సమితి 9, ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 7, ఇతరులు 5 స్థానాలకు పరిమితమయ్యారు. మేయర్ పీఠానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 34 కాగా, బీజేపీ 33 స్థానాలతో మెజారిటీకి ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్స్‌అఫీషియో ఓటు బీజేపీకి

## మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు

- కల్వకుంట్ల తారక రామారావు.
- 750 వార్డుల్లో విజయం సాధించామని ప్రకటన.
- అధికార దుర్వినియోగంపై ఆరోపణలు.
- సీపీఐతో కలిసి పోటీ చేసినట్లు వెల్లడి.

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల



ఫలితాలపై కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, 750 వార్డుల్లో మిగతా 2 లో...

## పర్యావరణ పరిరక్షణ దిశగా
# టీజీఎస్ఆర్టీసీ అడుగులు

- దేశంలోనే తొలి విద్యుత్ బస్సుల పునర్నిర్మాణ కార్యాచరణ.
- 2027 నాటికి 2,800 విద్యుత్ బస్సుల లక్ష్యం.
- కొత్త డిపోలు, ఛార్జింగ్ కేంద్రాలకు ప్రణాళిక.



2

## క్యాంపు రాజకీయాలపై
# ఎస్ఈసీ అప్రమత్తం

- 16 వరకు ఎన్నికల నియమావళి అమల్లోనే.
- ముగ్గురికి మించి గుంపులు నిషేధం.
- విజేతలు డిక్లరేషన్ తప్పనిసరి.

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య):**




తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో క్యాంపు రాజకీయాలు జోరందుకోవడంతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, మిగతా 2 లో...

## ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఖాకీలు



- వివాహేతర సంబంధం కేసులో డబ్బు డిమాండ్.
- ఎస్సై, కానిస్టేబుల్ అరెస్ట్.

2

## వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ జెండా

- ప్రధాన పార్టీలకు చెక్.
- 10లో 8 వార్డులు కైవసం.
- కవిత వ్యూహం ఫలించిన సంకేతాలు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య):**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కలిసి పోటీ చేసిన నేపథ్యంలో అనూహ్య ఫలితాలు వెలువడుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మొత్తం 10 వార్డులకు మిగతా 2 లో...

## నాది రేవంత్ రెడ్డిది లక్కీ జోడి



- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్.
- సమన్వయంతో పార్టీ ముందుకు.
- ప్రజల ఆకాంక్షలే లక్ష్యం.
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ గెలుపు ధీమా.

3

# పురపోరులో 'హస్తం' జోరు..

**హైదరాబాద్:** తెలంగాణ పురపాలక ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన గాలిని చాటుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉత్కంఠగా సాగింది. ఆది నుంచి ఆధిక్యం ప్రదర్శించిన కాంగ్రెస్, మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని పట్టణ ఓటర్ల మద్దతును పొందింది.

**హస్తం పార్టీ క్లీన్ స్వీప్..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించగా, జగిత్యాల జిల్లా ధర్మపురిలో 15/15 వార్డులను గెలుచుకుని విపక్షాలకు చాన్సే ఇవ్వలేదు. అలాగే నల్గొండ, మంచిర్యాల, రామగుండం కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

**ముఖ్యమైన విజయాలు - పరాజయాలు:**

రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ జెండా: రామగుండంలోని 60 డివిజన్లలో కాంగ్రెస్ 38 స్థానాలను గెలుచుకుని ఏకపక్ష విజయం సాధించింది.

**కరీంనగర్‌లో కమల వికాసం:** బీజేపీ పట్టు నిలుపుకుంటూ కరీంనగర్ కార్పొరేషన్‌ను దక్కించుకుంది.

**నల్గొండ క్లీన్ స్వీప్:** నల్గొండ కార్పొరేషన్‌లోని 48 వార్డుల్లో కాంగ్రెస్ 35 స్థానాలు సాధించి గులాబీ పార్టీని నామమాత్రం చేసింది.

**బీఆర్ఎస్ పట్టు ఎక్కడ?** కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో మరియు సంగారెడ్డి జిల్లాలోని 6 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ఆధిక్యం సాధించింది.

**38 చోట్ల హంగ్ ఉత్కంఠ!**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ రాలేదు (ఎబఅస్త్ర). ముఖ్యంగా మేడ్చల్ జిల్లా అలియాబాద్, కోహీర్, కేసముద్రం, అలంపూర్ వంటి చోట్ల స్వతంత్ర అభ్యర్థుల మద్దతు ఎటు ఉంటే అటు చైర్మన్ పీఠం దక్కనుంది. దీంతో అప్పుడే క్యాంపు రాజకీయం మొదలైంది.

**చారిత్రాత్మక విజయం:**

నల్గొండ జిల్లా చిట్యాల 1వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్‌జెండర్ నాగిళ్ల సుధాకర్ (కావేరి) భారీ మెజార్టీతో గెలిచి ఈ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**తర్వాతి ఘట్టం:**

ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈ నెల 16న (సోమవారం) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్ల ఎంపిక కోసం పరోక్ష ఎన్నిక జరగనుంది. ఒకవేళ ఓట్లు సమానమైతే లాటరీ విధానం ద్వారా విజేతను నిర్ణయిస్తారు

## కరీంనగర్‌లో కమల వికాసం

మొదటిపేజీ తరువాయి...

కీలకంగా మారింది. ఆ ఓటుతో బీజేపీ బలం 34కు చేరడంతో ఎటువంటి ఇతర పార్టీల మద్దతు అవసరం లేకుండానే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోవడం గమనార్హం. కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకున్నప్పటికీ బీజేపీ జోరును అడ్డుకోవడంలో విఫలమైంది. ఈ ఫలితాలతో కరీంనగర్ మరోసారి బీజేపీకి బలమైన కంచుకోటగా నిలిచిందని పార్టీ శ్రేణులు వ్యాఖ్యానిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ నిర్వహించిన కార్యక్రమాలు, అభివృద్ధి నినాదాలు ఓటర్లను ఆకట్టుకున్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. పాత నగర ప్రాంతాల్లోనూ బీజేపీ గట్టి పోటీ ఇచ్చి స్థానాలు గెలుచుకోవడం విశేషంగా మారింది. ఈ విజయంతో ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ బలాన్ని మరోసారి చాటుకున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**చరిత్ర సృష్టించిన బండి సంజయ్.!!**

**- మొట్టమొదటిసారి కరీంనగర్ లో కాషాయ జెండా.**
**- మున్సిపల్ కార్పొరేషన్ చరిత్ర సృష్టించిన బండి సంజయ్.**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బీజేపీ కైవసం చేసుకుంది. 60 డివిజన్లకు గాను 33 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచారు. బీజేపీ రెబల్ అభ్యర్థులు కూడా గెలవడంతో ఇక్కడ సునాయాసంగా బీజేపీ విజయం దక్కించుకున్నట్లయింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ కార్పొరేషన్ ను బీజేపీ కైవసం చేసుకుంది. కరీంనగర్ కార్పొరేషన్ చరిత్రలో తొలిసారి కాషాయ జెండా రెపరెపలాడనుంది. బండి సంజయ్ ఈ కార్పొరేషన్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. తాను కూడా కార్పొరేటర్ నుంచి ఎంపీ స్థాయికి ఎదిగిన విషయం తెలిసిందే. అందుకే అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ తానే దగ్గరుండి చూసుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై ప్రచారంలో విమర్శలు చేస్తూ తమను గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తెచ్చి కరీంనగర్ రూపు రేఖలను మారుస్తానని చెప్పారు. ప్రజలు కూడా బండి సంజయ్ కు మద్దతుగా నిలిచారు. దీంతో అత్యధిక స్థానాల్లో బీజేపీ కార్పొరేటర్లుగా గెలవడంతో ఇక్కడ కమలం పార్టీ అభ్యర్థి మేయర్ కానున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు

మొదటిపేజీ తరువాయి...

విజయం సాధించామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయని, తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని వ్యాఖ్యానించారు. 117 స్థానాల్లో మంచి ఫలితాలు సాధించామని కేటీఆర్ పేర్కొన్నారు. అనేక చోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ, ఇప్పటికే బేరసారాలు ప్రారంభమయ్యాయని అన్నారు. అయినప్పటికీ తమ పార్టీ బలాన్ని ఈ ఫలితాలు స్పష్టంగా చాటుతున్నాయని పేర్కొన్నారు.సింగరేణి ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీతో కలిసి పోటీ చేశామని, ఆ పార్టీకి మద్దతు ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకునేందుకు సీపీఐతో కలిసి వ్యూహాత్మకంగా పోటీ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచారని, భవిష్యత్ ఎన్నికల్లో మరింత బలంగా ముందుకు సాగుతామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## క్యాంపు రాజకీయాలపై
## ఎస్ఈసీ అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి...

జిల్లాల ఎన్నికల అధికారులకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల నియమావళి అమల్లోనే ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నెల 16 ఉదయం 11 గంటలకు ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో క్యాంపు రాజకీయాలు వేడెక్కుతున్నాయి. విజేతలను వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. పలు చోట్ల స్వతంత్రులు, ఇతర పార్టీల అభ్యర్థులను ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితులపై స్పందించిన ఎన్నికల సంఘం విజేతలు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉంటామని డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. ఎన్నిక ధ్రువపత్రం స్వయంగా విజేతలకే అందజేయాలని సూచించింది. నిఘా బృందాలను మరింత అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉండడంతో ముగ్గురికి మించి గుంపుగా ఉండరాదని పేర్కొంది. ముందస్తు అనుమతి లేకుండా ప్రైవేట్, టూరిస్టు బస్సుల్లో ప్రయాణించవద్దని సూచించింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే విజేతలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించింది. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## పర్యావరణ పరిరక్షణ దిశగా టీజీఎస్ఆర్టీసీ అడుగులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య):**

నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ వాయు కాలుష్యాన్ని తగ్గించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ హిత విద్యుత్ బస్సులను ప్రోత్సహిస్తూ పాత డీజిల్ బస్సులను విద్యుత్ వాహనాలుగా మార్చే పునర్నిర్మాణ సాంకేతికతను అమలు చేయడం ద్వారా దేశంలోనే తొలి సంస్థగా నిలవనుంది. హైదరాబాద్ నగరంలో కాలుష్యరహిత ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా 2025 సెప్టెంబర్ 15న పునర్నిర్మాణ టెండర్లు ఆహ్వానించి, సెప్టెంబర్ 30న ప్రక్రియ పూర్తి చేసింది. మొత్తం 240 బస్సుల పునర్నిర్మాణాన్ని సాయి గ్రీన్ మొబిలిటీకి 200, కళ్యాణి పవర్‌ట్రెయిన్ లిమిటెడ్‌కు 40 బస్సులు కేటాయించారు. 2027 నాటికి నగర బయటి వలయ రహదారి పరిధిలో 2,800 విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఆరు నగర డిపోలలో 325 విద్యుత్ బస్సులు నడుస్తుండగా, ఈ ఏడాది మరో 175 బస్సులు చేరనున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 19 అదనపు డిపోలలో ఛార్జింగ్ మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నారు. అదనంగా 10 కొత్త డిపోలు, 10 కొత్త ఛార్జింగ్ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.392 కోట్ల వ్యయం అంచనా వేశారు. 2023లో ముషీరాబాద్ డిపోకు చెందిన ఓ డీజిల్ బస్సును విద్యుత్ బస్సుగా మార్చి విజయవంతంగా నడిపిన పైలట్ ప్రాజెక్ట్ ఇప్పటికే అమల్లో ఉంది. సంస్థ ఉపాధ్యక్షుడు, నిర్వహణాధికారి వై. నాగిరెడ్డి ప్రజలను ఈ పర్యావరణ హిత ప్రయాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణా వినియోగం పెంచి, వ్యక్తిగత వాహనాలపై ఆధారాన్ని తగ్గిస్తే కాలుష్యం గణనీయంగా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఖాకీలు

**పోలవరం, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య):**

లంచం తీసుకుంటూ ఇద్దరు పోలీసులు ఏసీబీకి చిక్కిన ఘటన పోలవరం జిల్లాలో వెలుగుచూసింది. గంగారం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబు ఓ కేసులో చర్యలు తీసుకోకుండా ఉండేందుకు డబ్బు డిమాండ్ చేసి రంగేహస్తం పట్టుబడ్డారు. వివరాల ప్రకారం, వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న భర్త శివపై మొదటి భార్య కేసు నమోదు చేసింది. ఈ కేసులో కఠిన చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబు కలిసి రూ.20 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. డబ్బు ఇవ్వకపోతే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధితుడిని బెదిరించినట్లు తెలిసింది. డబ్బు ఇవ్వలేని పరిస్థితిలో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు లంచం ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు నటించాడు. ముందస్తు ప్రణాళిక ప్రకారం డబ్బు స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు అక్కడికి చేరుకుని ఇద్దరు పోలీసులను పట్టుకున్నారు. పట్టుబడ్డ ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి తదుపరి చర్యలు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ వెల్లడించింది. ఈ ఘటనతో పోలీసు శాఖలో కలకలం రేగింది.

## వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ జెండా

మొదటిపేజీ తరువాయి...

గాను 8 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒక్కో స్థానానికే పరిమితమయ్యాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతుదారులు ఈ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ తరపున బరిలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా 40 మున్సిపాలిటీల్లోని 212 వార్డుల్లో పోటీ చేశారు. వడ్డేపల్లిలో 8 వార్డులు గెలుచుకోగా, సుల్తానాబాద్‌లో ఒక వార్డు, పెద్దపల్లిలో ఒకటి, మంథనిలో ఒకటి గెలిచారు. రామగుండంలో 10 వార్డుల్లో లీడ్ కొనసాగుతుండగా, ఆదిలాబాద్‌లో 8 మంది అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు. మంచిర్యాలలో 4 స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ ముందంజలో ఉంది. ఓవరాల్‌గా సుమారు 40 వార్డులు గెలుస్తామని ఫార్వర్డ్ బ్లాక్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీలకు చెక్ పెడుతూ చిన్న పార్టీల ప్రభావం పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. స్థానిక సమస్యలు, అభ్యర్థుల వ్యక్తిగత ప్రాచుర్యం ఫలితాల్లో కీలక పాత్ర పోషించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ విజయం వెనుక కవిత వ్యూహం పనిచేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అక్కడ బలమైన నేతగా పేరున్న వడ్డేపల్లి శ్రీనన్న కొంతకాలం క్రితం తెలంగాణ జాగృతిలో చేరడం పార్టీకి బలం చేకూర్చినట్లు తెలుస్తోంది. ఆయన చేరికతో స్థానిక స్థాయిలో మద్దతు పెరిగి ఈ ఫలితాలు సాధ్యమైనట్లు సమాచారం.



## నాది రేవంత్ రెడ్డిది లక్కీ జోడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య):**

నాది, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిది లక్కీ జోడి అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గతంలో డి. శ్రీనివాస్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలిసి పార్టీని ఎలా నడిపారో అదే విధంగా తాము సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం, తాను కలిసి పనిచేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు ఉపయోగపడేలా అమలు చేస్తున్నామని, అందుకే ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని, ప్రజలు ప్రభుత్వ పనితీరుకు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమన్వయంతో ముందుకు సాగుతున్న పార్టీకి ప్రజల ఆశీర్వాదం కొనసాగుతుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.


# రంగారెడ్డి

## మోత్కూరు కౌన్సిలర్ గెలుపొందిన అభ్యర్థులు వీరే.

**మోత్కూరు, ఫిబ్రవరి 13 ( వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 12 వార్డు లకు 8 వార్డులు 3 బి.ఆర్.ఎస్. 1 స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. 1వార్డు పల్లెర్ల వెంకన్న గుప్తా తన సమీప అభ్యర్థి చోల్లేటి నరేష్ పై 806గెలుపొందారు. 2వార్డు కురిమిళ్ల ప్రమీల, రాములు తన సమీప అభ్యర్థి మర్రి మరియమ్మ పై 207 ఓట్లతో 3 వార్డులో సుల్తాన్ స్వామి తన సమీప అభ్యర్థి సుల్తాన్ మనోజ్ కుమార్ పై 116. 4వార్డులో కొండ శోభ తన సమీప అభ్యర్థి కస్తూరి జ్యోతి పై 124 గెలుపొందారు. 5 వ, వార్డు లో స్వతంత్ర అభ్యర్థి మొగుళ్ళ అనురాధ తన సమీప అభ్యర్థి కోక రేణుక పై 53 ఓట్లతో గెలుపొందారు. 6వ వార్డులో గడ్డం స్వప్న తన సమీప అభ్యర్థి దాసరి తిరుమలేష్ పై 173 ఓట్లతో గెలుపొందారు. 7వ, వార్డులో గనగాని శైలజ





తన సమీప అభ్యర్థి దొంతోజు శ్రీలత పై 8వ వార్డు పన్నాల శ్రీవిద్య తన సమీప సీపీఎం అభ్యర్థి కూరపాటి జయమ్మపై 824 ఓట్లతో గెలుపొందారు. 9వ, వార్డు బీసు శ్రీకాంత్ గౌడ్ తన సమీప అభ్యర్థి మన్నె భీమయ్య పై 238 గెలుపొందారు. 10వ, వార్డులో అభ్యర్థి నల్ల మధు తన సమీప అభ్యర్థి వర్రె మహేందర్ పై 53 ఓట్లతో గెలుపొందారు. 11వ,వార్డు కారుపోతుల వెంకన్న తన సమీప అభ్యర్థి పసల మరియన్న పై 284 ఓట్లతో గెలుపొందారు. 12వార్డులో మెంట రమణ తన సమీప అభ్యర్థి బి.ఆర్.ఎస్ కూరెళ్ళ పద్మ పై 140 ఓట్లతో గెలుపొందారు .మోత్కూరు మున్సిపల్ ఛైర్మెన్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుంది . మున్సిపల్ ఛైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీకి దక్కడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 13(వార్త వేదిక సూర్య):**



ఈ నెల 11వ తేదిన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో శుక్రవారం వచ్చిన ఫలితాలలో భాగంగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తరుపున గెలిచిన ప్రతి ఒక్కరికి బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... రానున్న జిహెచ్ఎంసి మరియు జిల్లా పరిషత్, ఎంపిటిసి ఎన్నికల్లో కూడా ఇదే ఫలితం రావాలని ఆకాంక్షిస్తున్నాను

## ఈనెల 16 వరకు జిల్లాలో 163, 144 సెక్షన్లు అమల్లో ఉంటాయి

- **జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతరావు**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ),ఫిబ్రవరి 13 వార్తా వేదిక సూర్య:**

జిల్లాలోని భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూర్ మున్సిపాలిటీలలో చైర్పర్సన్/వైస్ చైర్పర్సన్, పరోక్ష ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఈ నెల 16వ తేదీ వరకు జిల్లాలో భారతీయ నాగరిక సురక్షా సంహిత సెక్షన్ 163 (144)అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో కఠినంగా అమలులో కొనసాగుతుందని ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు జాగ్రత్త లో భాగంగా సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా ఏ ప్రజా లేదా ప్రైవేట్ ప్రదేశంలో ముగ్గురికి మించి వ్యక్తులు గుమికూడరాదని స్పష్టం చేశారు. అనధికార సమావేశాలు, శిబిరాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే విధంగా గుంపులు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. జిల్లాలోఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ వాహనాలు, టూర్ వాహనాలు లేదా ఇతర మార్గాల ద్వారా ముందస్తు అనుమతి లేకుండా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు మరియు రాజకీయ నాయకులు ఎన్నికల నియమాలను గౌరవించి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.



## ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప పీర్ అసెస్మెంట్ టీం

**రామన్నపేట ఫిబ్రవరి:(వార్త వేదిక సూర్య):**

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం పీర్ అసెస్మెంట్ టీం శంకర్ నాయక్ బృందం పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి వైద్యులు ,వైద్య సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ శ్వేతా ప్రియాంక, సివిల్ సర్జన్ పి వీరన్న, వైద్యులు రాజగోపాల్, మాధవాచారి, శ్రీనివాస్, దేవేందర్, నవీన్ సింగ్, స్వాతి బాయి ,వీణ, రజిని, వరుణ్ రెడ్డి, సుమంగళి, హెడ్ నర్సులు సువర్ణ, సోలి, జ్యోతి, నర్సింగ్, పారామెడికల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఫారెస్ట్ అధికారుల తనిఖీల్లో పట్టుబడిన కట్టెల లోడు



**మహేశ్వరం ఫిబ్రవరి 12 వార్తావేదిక సూర్య**

మహేశ్వరం గేట్ వద్ద తనిఖీల్లో భాగంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఫ్ఆర్ఓ తనిఖీ చేసి ఫారెస్ట్ ఆఫీసర్ కట్టెల రోడ్డుతో వెళ్తున్న డీసీఎం ను అదుపులోకి తీసుకున్నారు, వాటిలో వేప, తుమ్మ ,టేకు ,వంటి వివిధ రకాల 15 నుండి 20 సంవత్సరాల చెట్లను గుర్తించి 30 నుంచి 40 పెద్ద పెద్ద చెట్లను గుర్తించడం జరిగింది. ఒక డీసీఎం పట్టుకోగా ఇంకొక డీసీఎం మొక్కలను నరికిన స్థలములనే గుర్తించిన ఫారెస్ట్ అధికారులు.

## నందు పల్లి గ్రామ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఎకిగ్రీవంగా ఎన్నిక

### షేక్ హాజీ బాబా మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు

**మహేశ్వరం ఫిబ్రవరి 12 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, ముఖ్యఅతిథిగా పాల్గొని నందు పల్లి గ్రామ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా షేక్ ఎజాస్, ఉపాధ్యక్షునిగా మహమ్మద్ సాదిక్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజ పాషా, కార్యదర్శిగా షేక్ హబీబ్, కోశాధికారిగా మమ్మద్ ఖయ్యూం ఖాన్, కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ షాబు, మహమ్మద్ ఖాజాపాషా, సలహాదారులుగా మహమ్మద్ సాబీర్, మొహమ్మద్ సలీమ్ మియా, మొహమ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ గౌస్ ఖాన్, మహమ్మద్ ఖాజా మియా, సయ్యద్ అలీ. మహమ్మద్ రియాసత్ ఖాన్, మహమ్మద్ ఉస్మాన్ మియా, షేక్ ఉస్మాన్, మహమ్మద్ అజీజ్, మొహమ్మద్ ఖలీల్ అహ్మద్, మహమ్మద్ అన్ను బాబా, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఫకీర్ పాషా, తదితరులను ఎన్నుకున్నామని మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా అన్నారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ సాబీర్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జలాలుద్దీన్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల్ నాయకులు మహ్మద్ ఆరిఫ్,



మొహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ హబీవద్దీన్. మహమ్మద్ వాజిద్. నందు పల్లి గ్రామ మజీద్ ఇమామ్ మహమ్మద్ ఫుల్ ఖాన్ . గ్రామ పెద్దలు మహమ్మద్ అజర్. షేక్ గౌస్. షేక్ ఆరిఫ్ పాషా. షేక్ ఆసిఫ్. షేక్ అమ్జాద్. సయ్యద్ ఆసిఫ్. మొహమ్మద్ అన్వర్. మహ్మద్ అయుబ్ ఖాన్. షేక్ ఖాజా పాషా. తదితరులు పాల్గొన్నారు,

## ఆ ముగ్గురిలో చైర్మెన్ పీఠం ఎవరికి దక్కినో?

**మోత్కూరు ఫిబ్రవరి 13 (వార్తా వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపల్ చైర్మన్ పీఠం ఎస్సీ మహిళ రిజర్వు కాగా 2,వార్డు నుంచి







కురుమిళ్ళ ప్రమీల ,6వ, వార్డు నుంచి గడ్డం స్వప్న, 12వ వార్డు నుండి మెంట రమణ గెలుపొందారు.. ఈ ముగ్గురిలో మున్సిపల్ ఛైర్మెన్ ఎవరికి దక్కించుకుంటారో ఈ నెల16 దాకా వేచి చూడాల్సిందే.

## సమ్మర్ లో ప్రజలకు వాటర్ సమస్య లేకుండా చేయడమే నా లక్ష్యం

### మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ సొంత నిధులతో బోరు మోటర్ ఇప్పిచ్చిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంగోత్ నాయక్

**మహేశ్వరం ఫిబ్రవరి 13 వార్త వేదిక సూర్య**



మహేశ్వరం గ్రామ పంచాయతీ లో సర్పంచ్ మునగపాటి నవీన్, 11/12/వార్డ్ లో రెండు బోర్లలో మోటార్లు దింపారు ,11 వార్డు లో అంగోతు రాజునాయక్, తన సొంత ఖర్చులతో బోరు మోటార్ ఇపించారు. 12వార్డు లో గ్రామపంచాయతీ నిధులతో మోటర్లు దించారు , ఈ కార్యక్రమంలో ఆంగోత్ రాజు నాయక్. ఉప సర్పంచ్ జోరాల రమేష్ . సీనియర్ నాయకులు కర్రోళ చంద్రయ్య. ఎన్ సుధీర్ గౌడ్ . వార్డ్ సభ్యులు సున్నం కృష్ణ . కాకి పరమేశ్ . ఆర్ చంద్రమౌళి .ఏ విరిబాబు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదవ్, ఆవుల కాడి శ్రీశైలం యాదవ్. ఆర్ జంగయ్య . మిద్దింటి సురేష్ . తేల్దిరి శ్రీశైలం యాదవ్. మిద్దిన్టి బీరప్ప. ఎం సిద్దు. కాకి నాగేష్. మిదింటి ప్రభాకర్. పేయ్యల కుమార్. కోడ్రా శివ. తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది

### ఎమ్మెల్యే డి.సుదీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 13(వార్త వేదిక సూర్య)**



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య నగర్ నందు నివాసం ఉండే రవికుమార్ భుజం నొప్పికి సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి గారిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. బాధితుడు రవికుమార్ ఎల్.ఓ.సీ. చెక్కును ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం

## - ఎమ్మెల్యే బాలునాయక్ కి డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత సత్కారం

**దేవరకొండ ఫిబ్రవరి 13, ( వార్త వేదిక సూర్య):-**

దేవరకొండ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో దేవరకొండ మున్సిపాలిటీలో అధిక స్థానాలను సాధించి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ దేవరకొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసమే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ సమర్థ నాయకత్వం, పట్టణ అభివృద్ధిపై చూపిన కట్టుబాటు, ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన చురుకుదనం వల్లే పార్టీకి ఘన విజయం సాధ్యమైందని అన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఈ విజయం దేవరకొండ ప్రజలదేనని, ప్రతి కార్యకర్త శ్రమ ఫలితమని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పరిపాలన కోసం మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు 11 బి ఆర్ ఎస్ 6 బిజెపి 1 ఇండిపెండెంట్ 2 మొత్తం 20 కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ 11 మందితో చైర్మన్ ఎన్నిక జరుగుతుంది కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు



# యాదాద్రి భువనగిరి



**దేవరకొండ ఫిబ్రవరి 13, ( వార్తా వేదిక సూర్య):**

మహా శివరాత్రి సందర్భంగా శ్రీ అర్ధ నరేశ్వర్ స్వామి దేవాలయ బి ఆర్ ఎస్- దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ కి ఆహ్వాన పత్రిక అందించిన కొండ మల్లేపల్లి ఆలయ కమిటీ సభ్యులు

# మహా శివరాత్రికి ఏలేశ్వరం వచ్చే భక్తులకు త్రాగునీరు సమస్య తీర్చిన జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి

**దేవరకొండ ఫిబ్రవరి 13, ( వార్త వేదిక సూర్య):-**

15/02/2026 ఆదివారం రోజున చందంపేట మండలంలోని ఏలేశ్వరం గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా శివాలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు సమస్య ఉందని ఆలయ అధికారులు జాలే బ్రదర్స్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే మంచి మనసుతో స్పందించిన నాయకులు జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లు నేడు నాగార్జున సాగర్ ఎడమ కాల్వ నుండి డీసీఎం లోడ్ అంటే దాదాపుగా (30,000) ముప్పై వేల టాటా వాటర్ ప్యాకెట్లు స్టీమర్ ద్వారా ఏలేశ్వరం శివాలయానికి పంపించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాములు మాట్లాడుతూ గత ఐదు ఏళ్ల నుండి ప్రతీ శివరాత్రికి ఏలేశ్వరం శివాలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు సమస్య తీర్చుతున్న జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. వారిపై వారి కుటుంబ సభ్యులపై ఆ పార్వతీ పరమేశ్వరుని ఆశీస్సులు ఉండి వారు ప్రజాసేవలో ఉన్నతమైన స్థానానికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిమడుగు కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు



# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కాంగ్రెస్ కైవసం.

**నల్లగొండ , ఫిబ్రవరి 13 (వార్తా వేదిక సూర్య )**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో అధికార కాంగ్రెస్ పార్టీ తన జైత్రయాత్ర ను కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ ఆధిక్యం కనబరిచింది. మొత్తం 116 మున్సిపాలిటీలకు గాను కాంగ్రెస్ 90 మున్సిపాలిటీల్లో పాగా వేసి స్పష్టమైన ఆధిపత్యం సాధించింది. బీఆర్ఎస్ మాత్రం కేవలం 12 మున్సిపాలిటీలకే పరిమితమైంది. మరో 12 మున్సిపాలిటీల్లో హంగ్ పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ ఒక్క మున్సిపాలిటీ వరకే విజయాన్ని పరిమితం చేసుకోగా, నారాయణపేట మున్సిపాలిటీలో మాత్రం అత్యధిక వార్డులు దక్కించుకుంది. భైంసా మున్సిపాలిటీలో ఎంఐఎం పార్టీ అత్యధిక వార్డులు గెలుచుకుని తన ప్రభావాన్ని చాటుకుంది. ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ జోరు కొనసాగుతోందని సూచిస్తున్నాయి.



# నూతనంగా గెలుపొందిన బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు

- బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్.
- రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 13, (వార్తా వేదిక సూర్య):-**

దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన నూతన కౌన్సిలర్ లు కేతావత్ రూప్లా నాయక్ , పొట్ట మురళి, పొట్ట మధు, లకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్ , రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ , నేనావత్ కిషన్ నాయక్ , నీలా రవికుమార్ , కేతావత్ రవీందర్ నాయక్ ,ఇమ్రాన్, బూరన్, సర్పంచ్ బావోజీ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ ,రమావత్ తులసీరామ్, నేనావత్ నాగార్జున,తదితరులు ఉన్నారు





# వేరు వేరు పార్టీల నుంచి బ్రదర్స్ విన్

20 వ డివిజన్లో అన్న కాంగ్రెస్ పార్టీ నుంచి గెలవగా. 42 వ డివిజన్లో తమ్ముడు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి గెలిచారు. ఒకే కుటుంబంలో ఇద్దరు విజయం సాధించడం పట్టణం లో చర్చనీయ అంశమైంది.



# నల్లగొండ కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

కౌంటింగ్ లో అవతవకలు జరిగాయని బి ఆర్ ఎస్ నేతలు ఆరోపించారు. 29, 6 వార్డు లో రికౌటింగ్ పెట్టారని, 14 వ వార్డు లో రీ కౌంటింగ్ చేయాలని పట్టుబట్టారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి నిరసన చేపట్టారు. సైదిరెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆరో డివిజన్లో బిఆర్ అభ్యర్థి 11 ఓట్లతో గెలుపు, రేకౌంట్లోను గెలిచినట్లు అధికారులు ప్రకటించారు.



# చిట్యాల లో ట్రాన్స్ జెండర్ అభ్యర్థి విన్

నల్లగొండ జిల్లా లోని చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలలో ట్రాన్స్ జెండర్ అభ్యర్థి విజయం సాధించడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. చిట్యాల మున్సిపాలిటీ లో మొత్తం 12 వార్డులు ఉండగా 1 వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థి గా పోటీచేసిన ట్రాన్స్ జెండర్ నాగిళ్ళ సుధాకర్ 109 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ బలపరిచిన సి పి ఎం అభ్యర్థి జిట్టా నగేష్ పై సంచలన విజయం సాధించారు.



# ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు

- లింగోటంలో స్వయం పరిపాలన దినోత్సవం.
- సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి.


**నాంపల్లి ఫిబ్రవరి 13(వార్త వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా నాంపల్లిమండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 'స్వయం పరిపాలన దినోత్సవం' ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయులుగా మారి బోధిస్తున్న విద్యార్థులను చూసి ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నాయకత్వానికి పునాది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న నాయకత్వ లక్షణా లను వెలికితీయడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతగానో దోహదప డుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుని బాధ్యత ఎంత కీలకమైనదో విద్యార్థులు ప్రాక్టికల్‌గా తెలుసుకోవడం వల్ల వారిలో బాధ్యతాయుత ప్రవర్తన పెరుగుతుందని తెలిపారు. అందరి ముందు ధైర్యంగా మాట్లాడే శక్తిని పెంపొందించుకోవడం.ఒక తరగతిని లేదా వ్యవస్థను ఎలా నడిపించాలో నేర్చుకోవడం. మన చదువు కోసం కష్టపడే ఉపాధ్యాయుల శ్రమను గుర్తించి వారిని గౌరవించడం. చివరగా, "గురువు బాట – దేశానికి మేలు బాట" అని నినదిస్తూ, విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకుని గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బ్యాలెట్ బాక్సుల్లో వినతులు

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. సూర్య పేట 35 వ వార్డు ఓట్ల లెక్కింపు బాక్స్ లో వినతులు ప్రత్యక్షమయ్యాయి. " ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా..మేము రిటైర్మెంట్ అయ్యి 15 నెలలు గడిచింది. మాకు రావలసిన మీరు చెల్లించవలసిన ఏ ఒక్క పైసా కూడా రాలేదు…ఇవ్వలేదు.. అనేక ఇబ్బందులు పాడుతూ, అనారోగ్యం పాలు అవుతూ, ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స చేయించుకోలేక ఇప్పటి వరకు 62 మంది చనిపోయారు.. అందుకే బాధ తో మేము చనిపోక ముందే మా డబ్బులు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము" అని పెన్షనర్ లేఖ రాశారు. అలాగే పట్టణం లోని 48 వ వార్డు బ్యాలెట్ బాక్స్ లో 49 చీటీలు లభ్యమయ్యాయి. మెయిన్ రోడ్ విస్తరణ లో భాగంగా భూములు కోల్పోయిన తమకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. ఓటర్లు లేఖ లు రాశారు. ఎన్నికల లెక్కింపు లో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.




# నూతన బ్యూటీ పార్లర్ షాప్ ను ప్రారంభించిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

**దేవరకొండ ఫిబ్రవరి 13 ( వార్త వేదిక సూర్య):-**

కొండమల్లేపల్లి పట్టణంలో లేడీస్ బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు విద్యా, వైద్యం, బిజినెస్, సామాజిక సేవా కార్యక్రమాలు, అన్ని రంగాలలో రాణించాలని.. వాళ్ల ప్రతిభను కనపరచాలని అన్నారు. బ్యూటీ పార్లర్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడిదాల పద్మా వెంకటయ్య, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు




# లింగటంలో మెరుస్తున్న హైమాస్ట్ వెలుగులు.

- సర్పంచ్ చొరవతో మారుతున్న గ్రామం రూపురేఖలు.
- సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి.

**నాంపల్లి ఫిబ్రవరి 13(వార్త వేదిక సూర్య)**

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. గత పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హైమాస్ట్ (ఎఆస్త్రష్ట్ర-మీఖర్) లైట్లు కాలిపోయి, చాలా కాలంగా గ్రామంలోని ప్రధాన వీధులు చీకటిమయంగా మారాయి. గత పాలకులు వీటిని పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు రాత్రి వేళల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి గారు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, గ్రామాన్ని చీకటి నుంచి విముక్తి చేయాలనే సంకల్పంతో పాత లైట్లను తొలగించి, వాటి స్థానంలో సరికొత్త హైమాస్ట్ లైట్లను మరియు పెద్ద ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రతి వీధిలో వెలుగులు ఉండాలన్నదే మా లక్ష్యం. లింగ టాన్ని జిల్లాలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం" అని పేర్కొన్నారు. చాలా రోజులుగా కాలిపోయి ఉన్న లైట్ల స్థానంలో కొత్త లైట్లు రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ విజిత ప్రభాకర్ రెడ్డి గారి పనితీరును చూసి, గ్రామానికి మంచి రోజులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# కొండమల్లేపల్లి మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఎన్నిక

## అధ్యక్షుడిగా నూతనగంటి జగదీష్

**దేవరకొండ,ఫిబ్రవరి 13, ( వార్త వేదిక సూర్య)**

కొండమల్లేపల్లి పట్టణ మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ నిర్వాహకులు శుక్రవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గంటి జగన్ ను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉప అధ్యక్షుడుగా కూన భానుచందర్,గౌరవ అధ్యక్షుడిగా సముద్రాల మధు,కోశాధికారిగా ఇప్పలపల్లి నరేష్లను కమిటీ సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా నాణ్యమైన వస్తువులను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వ్యాపారంతోపాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా వస్తువులను అందించి తోడ్పాటు గా ఉండాలన్నారు. ఏదైనా రిపేర్ సంభవిస్తే సంబంధిత నిర్వాహకులు వెంటనే స్పందించాలని సూచించారు. అందరు కలిసికట్టుగా ఉంటే సమస్యలు ఎదుర్కోవడానికి వ్యాపారంలో ముందుకు పోవడానికి బలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్, మురళి, రఘు,సంతు, ఉపేందర్,సాయి,సత్యం తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకుని కలిసిన దిండి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**దేవరకొండ ఫిబ్రవరి 13, ( వార్తా వేదిక సూర్య):-**



గుండ్లపల్లి (డిండి)మండలశీ కటిక బండ తండ నూతన సర్పంచ్ కొర్ర లక్ష్మీ - బాధ్య నాయక్ బృందం బి ఆర్ ఎస్ - దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో కొర్ర గోపాల్. వరుణ్ కుమార్. మూడవత్ కృష్ణ కొర్ర చందు. కొర్ర రమేష్ కొర్ర మల్లేష్ కొర్ర జైపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఖమ్మంలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

- 7 మున్సిపాలిటీలపై హస్తం ద పాగా
- మధిరలో 18 వార్డులతో స్పష్టమైన ఆధిక్యం
- కొత్తగూడెం కార్పొరేషన్‌లో హంగ్.. సీపీఐకి బీఆర్ఎస్ మద్దతు

**ఖమ్మం, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య ):**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. జిల్లాలోని అశ్వారావుపేట, ఇల్లెందు, కల్లూరు, మధిర, సత్తుపల్లి, వైరా, ఎదులాపురం మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. అన్ని మున్సిపాలిటీల్లో స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ సత్తాచాటింది. అశ్వారావుపేటలో 22 వార్డులకు గానూ




కాంగ్రెస్ 17 వార్డులు గెలుచుకోగా, భారత రాష్ట్ర సమితి 2, భారతీయ జనతా పార్టీ 1, ఇతరులు 2 స్థానాల్లో విజయం సాధించారు. ఇల్లెందులో 24 వార్డుల్లో కాంగ్రెస్ 19 గెలుచుకుని ఆధిపత్యం చాటింది. కల్లూరులో 20 వార్డుల్లో 12 స్థానాలను కాంగ్రెస్ దక్కించుకోగా, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 1 స్థానాల్లో గెలిచారు. ఉప ముఖ్యమంత్రి మల్లూ భట్టి విక్రమార్క నియోజకవర్గమైన మధిరలో కాంగ్రెస్ ఘన విజయాన్ని నమోదు చేసింది. 22 వార్డుల్లో 18 స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. బీఆర్ఎస్ ఒకటి, ఇతరులు మూడు వార్డులు గెలిచారు. వైరా, మధిర, ఎదులాపురం, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లో మొత్తం 117 వార్డులకు గానూ 83 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీల్లో 46 వార్డులకు 36 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ఇక కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఆసక్తికర పరిస్థితి నెలకొంది. 60 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో సీపీఐ 24, కాంగ్రెస్ 20, బీఆర్ఎస్ 9, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 5 చోట్ల విజయం సాధించారు. మేయర్ పీఠం కోసం 31 మంది కార్పొరేటర్ల మద్దతు అవసరముండగా, సీపీఐకి మద్దతు ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు. దీంతో మేయర్ పదవి సీపీఐ ఖాతాలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద సంబరాలు నిర్వహించి విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు. జిల్లాలో కాంగ్రెస్ పట్టు మరింత బలపడినట్లు ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

# మధిరలో టీడీపీ హ్యాట్రిక్ విజయం

- 17వ వార్డులో ములకలపల్లి వినయ్ కుమార్ గెలుపు.
- 128 ఓట్ల మెజారిటీతో స్పష్టమైన ఆధిక్యం.
- పోటీ చేసిన మూడు స్థానాల్లోనే విజయం.

**మధిర, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య ):**



తెలంగాణలో మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి పొత్తులో పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ ముచ్చటగా మూడు వార్డుల్లో విజయం సాధించింది. 17వ వార్డు నుంచి ములకలపల్లి వినయ్ కుమార్ 128 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభం నుంచే వినయ్ కుమార్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచారు. చివరి ఫలితాల్లో ఆయన ప్రత్యర్థిపై గణనీయమైన మెజారిటీ సాధించారు. ఈ గెలుపుతో మధిరలో టీడీపీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసిన మూడు స్థానాల్లోనే విజయం సాధించడం విశేషంగా మారింది. వంద శాతం స్ట్రైక్ రేట్‌తో మూడు స్థానాలను కైవసం చేసుకోవడం పార్టీకి ఉత్సాహాన్ని నింపింది. స్థానికంగా టీడీపీ బలాన్ని మరోసారి చాటుకున్నామని నాయకులు పేర్కొంటున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఇదే జోష్ కొనసాగుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# నల్గొండలో కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం: కోమటిరెడ్డి

- 48 వార్డుల్లో 27 కాంగ్రెస్ ఖాతాలో.
- హైదరాబాద్‌కు దీటుగా నల్గొండ అభివృద్ధి హామీ.
- వారానికి రెండు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రకటన.

**నల్గొండ, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య ):**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు అఖండ మెజారిటీ కట్టబెట్టిన నల్గొండ ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలనకు ఈ గెలుపు నిదర్శనమని పేర్కొన్నారు. మొత్తం 48 వార్డుల్లో కాంగ్రెస్ 27 స్థానాలు గెలుచుకోగా, భారత రాష్ట్ర సమితి 9, భారతీయ జనతా పార్టీ 4, ఇతరులు 8 స్థానాలు దక్కించుకున్నారు. ఈ ఫలితాలతో నల్గొండలో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. "నల్గొండ అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే నల్గొండ" అని ప్రజలు



మరోసారి నిరూపించారని మంత్రి వ్యాఖ్యానించారు. గెలుపొందిన కార్పొరేటర్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచిస్తూ, ఓటమి చెందిన అభ్యర్థులు నిరుత్సాహపడవద్దని అన్నారు. తమ డివిజన్లలోని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇకపై వారానికి రెండు రోజులు నల్గొండలోనే అందుబాటులో ఉంటానని మంత్రి ప్రకటించారు. ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బార్ నిర్వహించి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకలకు పిలుపు..

- ఫిబ్రవరి 17న ప్రత్యేక కార్యక్రమాలు
- కేక్ కట్టింగ్, ప్రత్యేక పాట విడుదల
- కార్యకర్తలకు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య ):**



ఈ నెల 17న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో భారీ స్థాయిలో వేడుకలు నిర్వహిస్తున్నట్టు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎల్పీ ఉపనాయకుడు టి హరీశ్ రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలు పాల్గొంటారని వెల్లడించారు. కార్యక్రమంలో కేక్ కట్టింగ్, కేసీఆర్‌పై రూపొందించిన ప్రత్యేక గీతం విడుదల వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి 17న రాష్ట్ర నలుమూలల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు భారీగా తరలి రావాలని తలసాని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నల్లగొండ కౌంటింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ ఆందోళన

- 14వ వార్డు ఫలితంపై వివాదం.
- రీకౌంటింగ్ కోరినా ద పట్టించుకోలేదని ఆరోపణ.
- మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి అరెస్ట్.

**నల్లగొండ, ఫిబ్రవరి 13 (వార్త వేదిక సూర్య):**

నల్లగొండ మున్సిపల్ కౌంటింగ్ కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. 14వ వార్డు ఫలితంపై భారత రాష్ట్ర సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తమ అభ్యర్థి ఆరు ఓట్ల తేడాతో గెలిచిన తర్వాత ఫలితాన్ని మార్చారని పార్టీ నేతలు ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటించిన అనంతరం ఫలితాల్లో మార్పు చేశారని, రీకౌంటింగ్ కోరినా అధికారులు వినిపించుకోలేదని పార్టీ శ్రేణులు ఆరోపించాయి. దీంతో కౌంటింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఉద్రిక్తత పెరగడంతో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. ఆయన అరెస్ట్‌తో కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. ఫలితాలపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. పరిస్థితిని పర్యవేక్షిస్తున్న అది కారులు శాంతి భద్రతలు కాపాడేందుకు చర్యలు చేపట్టారు.





# ఈత పండ్లు సహజ తీపి, శక్తినిచ్చే పోషకాహారం



సహజ తీపితో ప్రత్యేక గుర్తింపు ఈత పండ్లు (ఖర్జూరాలు) సహజ తీపితో ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన పండ్లుగా గుర్తింపు పొందాయి. తాజా ఈత పండ్లతో పాటు ఎండబెట్టిన ఖర్జూరాలు కూడా మార్కెట్‌లో విస్తృతంగా లభిస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఉపవాసకాలంలో, పండుగల సందర్భాల్లో ఈత పండ్ల వినియోగం ఎక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు. తక్కువ మోతాదులోనే ఎక్కువ శక్తిని అందించే గుణం ఈ పండ్ల ప్రత్యేకతగా నిలుస్తోంది. శక్తి, రక్తహీనత నివారణకు తోడ్పాటు ఈత పండ్లలో సహజ చక్కెరలు, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉండటంతో శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలసటగా అనిపించే వారికి ఈత పండ్లు ఉపశమనంగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు. రక్తహీనత సమస్య ఉన్నవారికి కూడా పరిమితంగా ఈత పండ్లు మేలు చేస్తాయని సూచిస్తున్నారు. పిల్లలు, గర్భిణులు వైద్యుల సలహాతో తీసుకుంటే ఉపయోగకరమని నిపుణులు అంటున్నారు.

- జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి మేలు

ఈత పండ్లలో ఫైబర్ అధికంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుందని వైద్యులు చెబుతున్నారు. మలబద్ధకం సమస్య తగ్గించడంలో ఇవి సహాయపడతాయని పేర్కొంటున్నారు. అలాగే పొటాషియం ఉండటం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. పరిమిత మోతాదులో తీసుకుంటే శరీరానికి అవసరమైన ఖనిజాలు సహజంగానే అందుతాయని నిపుణుల అభిప్రాయం. పరిమితిలో తీసుకోవాల్సిన అవసరం ఈత పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, వీటిలో సహజ చక్కెరలు అధికంగా ఉండటంతో అతిగా తినడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా షుగర్ ఉన్నవారు పరిమితంగా మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. రోజుకు రెండు నుంచి మూడు ఈత పండ్లు సరిపోతాయని పేర్కొంటున్నారు. సరైన మోతాదులో తీసుకుంటే ఈత పండ్లు రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా అందించే సహజ ఆహారంగా నిలుస్తాయని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వాహనదారులకు గుడ్‌న్యూస్.

## 25 శాతం టోల్ ఫీజుల తగ్గింపు..!




ఎక్స్‌ప్రెస్‌వేల్లో ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పాక్షికంగా మాత్రమే పూర్తైన జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ రుసుములను తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సవరించిన నిబంధనలు ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి రానున్నాయి. రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రకటన ప్రకారం, జాతీయ రహదారి రుసుము నిబంధనలు2008కు సవరణలు చేయబడినట్లు వెల్లడించింది. ఇప్పటివరకు ఎక్స్‌ప్రెస్‌వే పూర్తిగా సిద్ధం కాకపోయినా, పూర్తైన భాగానికి 25 శాతం అధిక టోల్ వసూలు చేసేవారు. ఇప్పుడు ఆ విధానాన్ని మార్చారు.

**కొత్త నిబంధన ఏమిటి?**

ఒక జాతీయ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం నుంచి ముగింపు వరకు పూర్తిగా పనిచేయకపోతే, పూర్తయిన భాగానికి మాత్రమే సాధారణ జాతీయ రహదారి రేటు ప్రకారం టోల్ వసూలు చేయనున్నారు. అంటే, ఎక్స్‌ప్రెస్‌వేకు వర్తించే 25 శాతం అదనపు రుసుము ఇకపై వసూలు చేయరు.

**ఇప్పటి వరకు పరిస్థితి**

ఎక్స్‌ప్రెస్‌వేలు వేగవంతమైన ప్రయాణానికి అనుకూలంగా ఉండటంతో సాధారణ రహదారుల కంటే 25 శాతం ఎక్కువ రుసుము విధించేవారు. అయితే నిర్మాణం పూర్తికాకముందే అధిక టోల్ వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాల్లో అసంపూర్ణ ప్రాజెక్టులపై కూడా పూర్తి టోల్ వసూలు చేస్తున్నట్లు ఆక్షేపణలు వ్యక్తమయ్యాయి.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంది. నిర్మాణంలో ఉన్న ఎక్స్‌ప్రెస్‌వేలపై అధిక రుసుములు విధించకుండా, సాధారణ రేటు మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేసింది.

ఈ మార్పుతో నగరాల మధ్య ప్రయాణించే వాహనదారులకు కొంతమేర ఆర్థిక ఉపశమనం లభించనుంది.

# ఉచిత స్కూటీ అంటూ వైరల్

## అసలు నిజం ఇదే

ఆధార్ కార్డు ఉన్న ప్రతి మహిళకు ఉచితంగా స్కూటీ ఇవ్వనున్నట్లు చెబుతూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో పూర్తిగా తప్పుడు సమాచారమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు ఉచిత స్కూటర్లు అందిస్తున్నారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం అలాంటి పథకం ఏదీ అమలులో లేదని అధికారులు వెల్లడించారు. ఈ వీడియోపై పరిశీలన జరిపిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో నిజ నిర్ధారణ విభాగం, ఇది కృత్రిమ మేధస్సు సాంకేతికతతో తయారు చేసిన నకిలీ వీడియో అని వెల్లడించింది. వీడియోలో చేసిన ప్రకటనలకు ప్రభుత్వంతో ఎలాంటి సంబంధం లేదని, ప్రజలను తప్పుదారి పట్టించే ఉద్దేశంతో రూపొందించబడినదేనని పేర్కొంది. ఇటీవలి కాలంలో రాజకీయ నాయకుల స్వరాలు, ముఖాలను అనుకరిస్తూ నకిలీ వీడియోలు సృష్టించి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు పెరుగుతున్నాయని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి సందేశాలను నమ్మకముందు అధికారిక వనరుల ద్వారా నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై సరైన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్ ఎంఎెష్ట్రవఎవ.స్త్రశీజ.ఱఅ ను మాత్రమే ఆధారంగా తీసుకోవాలని సూచించారు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాల పేరుతో వచ్చే అనుమానాస్పద వీడియోలు, వార్తలు కనిపించినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. డిజిటల్ యుగంలో తప్పుడు వార్తలు వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఏ పథకం గురించి అయినా అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే నమ్మాలని, నిర్ధారణ లేని సమాచారాన్ని పంచుకోవడం నివారించాలని సూచిస్తున్నారు.



# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. కొనుగోలుదారులకు ఊరట

గత మూడు నాలుగు రోజులుగా స్థిరంగా కొనసాగిన బంగారం, వెండి ధరలు తాజాగా తగ్గుముఖం పట్టాయి. ధరలు ఒక్కసారిగా కిందకు రావడంతో కొనుగోలుదారులకు ఊరట లభించింది. బంగారం ధర గ్రాముకు రూ.2500కు పైగా తగ్గగా, వెండి ధర కిలోకు సుమారు రూ.15,000 వరకు తగ్గింది. ఈ రోజు ఉదయం పది గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,780గా నమోదైంది. నిన్నటి ధరతో పోల్చితే రూ.2,620 తగ్గింది. అదే విధంగా 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,42,800కు చేరుకుని రూ.2,400 మేర తగ్గుదల నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా బంగారం ధరలు తగ్గాయి. అక్కడ 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,930గా ఉండగా, 22 క్యారెట్ల పది గ్రాముల ధర రూ.1,42,950గా నమోదైంది. వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.8 లక్షలుగా ఉంది. ఇదే ధర ఢిల్లీలోనూ కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో పాటు డిమాండ్ తగ్గుదల కారణంగా ధరల్లో ఈ తగ్గుదల కనిపించినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.




# వరల్డ్ కప్‌లో జింబాబ్వే సంచలన విజయం.

టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వే సాధించిన సంచలన విజయంపై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించారు. బలమైన ఆస్ట్రేలియాను ఓడించడం సాధారణ విషయం కాదని, ఇది జింబాబ్వే జట్టు నుంచి వచ్చిన గొప్ప విజయమని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టుదలతో ఆడిన జింబాబ్వే ఆటగాళ్లను కొనియాడుతూ ఈ గెలుపును "జట్టు సామర్థ్యాన్ని చాటిన విజయం"గా అభివర్ణించారు. టీ20 ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు 23 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. బ్రియాన్ బెన్నెట్ అద్భుతంగా ఆడి అర్ధశతకం సాధించగా, మరుమాని, ర్యాన్ బర్ల్ కీలక పరుగులు జోడించారు. 170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ అద్భుత బౌలింగ్‌తో నాలుగు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్‌ను కుదేలు చేశాడు. బ్రాడ్ ఎవాన్స్ మూడు వికెట్లతో మెరుగైన సహకారం అందించాడు. ఫలితంగా ఆస్ట్రేలియా జట్టు 19.3 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. మాట్ రెన్‌షా ఒంటరి పోరాటం చేస్తూ అర్ధశతకం సాధించినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలమవడంతో ఆస్ట్రేలియాకు ఓటమి తప్పలేదు. జింబాబ్వే ఫీల్డింగ్, బౌలింగ్‌పై భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ప్రశంసలు కురిపించారు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియాపై జింబాబ్వేకు ఇది రెండో విజయం కావడం విశేషం. గతంలో జరిగిన తొలి ప్రపంచకప్‌లోనూ జింబాబ్వే ఆసీస్‌పై విజయం సాధించింది. ఈ విజయంతో టోర్నమెంట్ మరింత ఉత్కంఠభరితంగా మారింది.

# గతంలో జోక్స్‌తోనే కాలక్షేపం చేసేవాడిని.

## ఇప్పుడలా కాదు: ఇషాన్ కిషన్

భారత జట్టు స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఇటీవలి కాలంలో అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. దేశవాళీ పోటీల్లో రాణిస్తూ తిరిగి జట్టులో స్థానం సంపాదించిన ఇషాన్, ప్రస్తుతం తన ఆటలో వచ్చిన మార్పులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో ఎక్కువ సమయం సరదా మాటలతో గడిపేవాడినని, ఇప్పుడు మాత్రం పూర్తిగా ఆటపైనే దృష్టి పెట్టుతున్నానని వెల్లడించాడు. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత జట్టులోకి తిరిగి వచ్చిన ఇషాన్, న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌ల నుంచి మంచి ప్రదర్శనలు చేస్తూ వస్తున్నాడు. తాజాగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 24 బంతుల్లోనే 61 పరుగులు చేసి జట్టుకు వేగవంతమైన ఆరంభం అందించాడు. ఈ ప్రదర్శనతో ప్రపంచ కప్‌లోనూ తన స్థానం బలపరుచుకున్నాడు.



ఈ సందర్భంగా ఇషాన్ మాట్లాడుతూ, గతంలో రోజంతా సరదా మాటలతోనే కాలక్షేపం చేసేవాడినని, ఇప్పుడు ఆఅలవాటును తగ్గించి బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌పై ఎక్కువ సమయం కేటాయిస్తున్నానని తెలిపాడు. జట్టుకు ఉపయోగపడే విధంగా తనను తాను మార్చుకున్నానని, క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తున్నానని పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌పాకిస్థాన్ మధ్య కీలక పోరు జరగనుంది. పాకిస్థాన్ బౌలర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ యాక్షన్‌పై జరుగుతున్న చర్చల నేపథ్యంలో కూడా ఇషాన్ స్పందించాడు. ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, బంతిని గమనిస్తూ సహజమైన ఆట ఆడడమే లక్ష్యమని చెప్పాడు. మంచి స్కోరు సాధించి జట్టుకు విజయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపాడు. ప్రస్తుతం ఇషాన్ ప్రదర్శన జట్టుకు బలాన్నిస్తుండగా, కీలక మ్యాచ్‌కు ముందు అతని ఆత్మవిశ్వాసం అభిమానుల్లో ఆశలు పెంచుతోంది.

## చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఐపీఎల్ పోటీలు సమీపిస్తున్న నేపథ్యంలో క్రికెట్ అభిమానులకు కర్ణాటక ప్రభుత్వం శు భవార్త తెలిపింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. ప్రేక్షకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, టికెట్లు, ప్రేక్షకుల నియంత్రణ, మైదాన ప్రవేశ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందిస్తూ, క్రికెట్ అభిమానుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రజా భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైకెల్ డి కున్హా నివేదికలో పేర్కొన్న సూచనలను అమలు చేస్తామని వెల్లడించారు. బాధ్యతాయుతంగా మ్యాచ్‌ల నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్టేడియంలో గరిష్ఠంగా 35 వేల మంది ప్రేక్షకులకే అనుమతి ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదిలా ఉండగా, గత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో పాటు అనేక మంది గాయపడిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు న్యాయ సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆ సంఘం నివేదిక ఆధారంగానే ప్రస్తుతం కొత్త మార్గదర్శకాలు అమలు చేయనున్నారు. ఈ నిర్ణయంతో ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించాలనుకున్న అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభానికి ముందు వచ్చిన ఈ నిర్ణయం బెంగళూరు క్రికెట్ అభిమానులకు ఊరట కలిగించింది.




## ఆస్ట్రేలియాకు షాక్.. జింబాబ్వే సంచలన విజయం



ఐసీసీ టీ20 ప్రపంచకప్లో సంచలన ఫలితం నమోదైంది. బలమైన ఆస్ట్రేలియా జాతీయ క్రికెట్ జట్టుపై జింబాబ్వే జాతీయ క్రికెట్ జట్టు 23 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే ఆటగాళ్లు సమిష్టిగా రాణించి ప్రపంచ క్రికెట్‌లో సంచలనం సృష్టించారు.

**బెన్నెట్ అర్ధశతకం**

మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ 64 పరుగులతో జట్టుకు బలమైన ఆరంభం అందించాడు. అతని ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు ఉన్నాయి. మరుమని 35, ర్యాన్ బర్ల్ 35, సికందర్ రాజా 25 పరుగులు చేసి స్కోరును పెంచారు. 15 ఓవర్లకే 125 పరుగులు చేసిన జింబాబ్వే భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. అయితే చివరి ఐదు ఓవర్లలో ఆస్ట్రేలియా బౌలర్లు కట్టడి చేయడంతో 44 పరుగులకే పరిమితమైంది.

**ఆసీస్ చేతులెత్తేసింది**

170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 19.3 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. మ్యాట్ రెన్షా 65 పరుగులు, గ్లెన్ మ్యాక్స్‌వెల్ 31 పరుగులతో పోరాడినా జట్టును గెలుపు దిశగా నడిపించలేకపోయారు. చేజింగ్ ఆరంభంలోనే 29 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి ఆసీస్ కష్టాల్లో పడింది. ఐదో వికెట్‌కు మ్యాక్స్‌వెల్‌రెన్షా జోడీ 77 పరుగులు జోడించినా మ్యాచ్‌ను మలుపుతిప్పలేకపోయారు.

**ముజరబానీ మెరుపు**

జింబాబ్వే బౌలర్లలో బ్లెసింగ్ ముజరబానీ 4 ఓవర్లలో 17 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. బ్రాడ్ ఇవాన్స్ మూడు వికెట్లు సాధించాడు. అద్భుత ప్రదర్శనకు ముజరబానీకి మ్యాచ్ ఉత్తమ ఆటగాడి పురస్కారం లభించింది. అంతేకాదు, టీ20ల్లో వంద వికెట్లు పూర్తి చేసిన బౌలర్‌గా కూడా అతను ప్రత్యేక గుర్తింపు పొందాడు.

ఈ విజయంతో జింబాబ్వే టోర్నీలో తన అవకాశాలను బలపరుచుకోగా, ఆస్ట్రేలియాకు ఇది ఊహించని షాక్‌గా మారింది.

# అతడు సక్సెస్ అవ్వలేడు.

## - అభిషేక్ శర్మపై పాక్ మాజీ ఆటగాడి వ్యాఖ్యలు

టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో భారత్‌పాకిస్థాన్ మధ్య జరగనున్న హై వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు మాటల యుద్ధం మొదలైంది. భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మపై పాకిస్థాన్ మాజీ పేసర్ మహ్మద్ ఆమీర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అభిషేక్ శర్మ ఆటతీరుపై స్పందించిన ఆమీర్, అతడు ఎక్కువగా బంతిని బలంగా కొట్టేందుకు ప్రయత్నించే ఆటగాడని పేర్కొన్నాడు. సరైన బ్యాటింగ్ పద్ధతి లేదని, ఇలాంటి శైలిలో స్థిరంగా విజయాలు సాధించడం కష్టమని అభిప్రాయపడ్డాడు. ప్రతి ఇన్నింగ్స్‌లో ఒకే విధంగా ఆడేందుకు ప్రయత్నించడం వల్ల విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వ్యాఖ్యానించాడు. బంతి స్వింగ్ అయినా లేదా శరీరానికి దగ్గరగా వేసినా అభిషేక్ ఇబ్బంది పడతాడని కూడా ఆమీర్ పేర్కొన్నాడు. అయితే అతడిని తక్కువగా చూడటం లేదని, సరైన రోజున ప్రత్యర్థి జట్లకు ప్రమాదకరంగా మారగల సామర్థ్యం ఉన్న ఆటగాడని కూడా చెప్పాడు. ఇదిలా ఉండగా, ఇటీవల అనారోగ్య కారణంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు అభిషేక్ దూరమయ్యాడు. పాకిస్థాన్‌తో జరిగే కీలక మ్యాచ్‌కు ముందు అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడా లేదా అన్నది ఆసక్తిగా మారింది. భారత్‌పాకిస్థాన్ పోరుకు ముందు ఈ వ్యాఖ్యలు మరింత ఉత్కంఠను పెంచాయి.

# మేడం సార్ మేడం అంతే..!

**కుర్రాళ్లను కవ్విస్తున్న పూజిత పొన్నాడ**



తెలుగు చిత్రసీమలో తన అందం, నటనతో గుర్తింపు తెచ్చుకున్న పూజిత పొన్నాడ మొదటిసారి ఊపిరి చిత్రంతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత ప్రేమమ్ సినిమాలో కాలేజీ విద్యార్థినిగా కనిపించి తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిన్న పాత్రలతోనే మంచి గుర్తింపు సంపాదించిన పూజిత, ఆరంభం నుంచే తన క్యూట్‌నెస్‌తో ప్రేక్షకుల మనసు దోచుకుంది. అయితే ఆమెకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చిత్రం రంగస్థలం. ఇందులో ఆది పినిశెట్టి ప్రేమికురాలు పద్మ పాత్రలో కనిపించిన పూజిత, తక్కువ సన్నివేశాలే ఉన్నప్పటికీ తన అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రం తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చినప్పటికీ, ఆశించిన స్థాయి గుర్తింపు మాత్రం రాలేదనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ వంటి చిత్రాల్లో నటించి తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఇటీవల హరిహర వీరమల్లు సినిమాలో ప్రత్యేక గీతంలో మెరిసి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అలాగే తమిళ చిత్రంలోనూ నటిస్తూ తన పరిధిని విస్తరించుకుంటోంది.

సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లో కూడా పూజిత చురుకుగా ఉంటోంది. తాజాగా పంచుకున్న చిత్రాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. సాంప్రదాయ మరియు ఆధునిక దుస్తుల్లో కనిపిస్తూ తన అందంతో యువతను ఆకట్టుకుంటోంది. అందం, నటన రెండూ ఉన్నప్పటికీ ఇంకా పెద్ద అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఈ నటి, మంచి కథలు వస్తే తప్పకుండా మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# అల్లు శిరీష్ హల్దీ వేడుక..

**తాను మిస్ అయ్యానంటూ బన్నీ భావోద్వేగ సందేశం!**



మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమ్ముడు, యువ హీరో అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా అల్లు కుటుంబంలో పెళ్లి సంబరాలు ప్రారంభమయ్యాయి. తాజాగా నిర్వహించిన శిరీష్ హల్దీ వేడుక చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చకు దారి తీశాయి. పసుపు కార్యక్రమం ఎంతో ఆత్మీయంగా, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. అయితే ఈ ప్రత్యేక వేడుకకు అన్న అల్లు అర్జున్ హాజరు కాలేకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రస్తుతం దర్శకుడు అట్లీతో చేస్తున్న చిత్రీకరణ పనుల కారణంగా విదేశాల్లో ఉండటంతో ఆయన ఈ కార్యక్రమానికి దూరంగా ఉండాల్సి వచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా అల్లు అర్జున్ సామాజిక మాధ్యమం ద్వారా భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. తమ్ముడి హల్దీ వేడుక ఫోటోను పంచుకుంటూ, “నేను అక్కడ ఉండాల్సిందిడ కానీ ఉండలేకపోయాను” అనే భావాన్ని వ్యక్తం చేశారు. అలాగే శిరీష్ మరియు ఆయన జీవిత భాగస్వామి నయనికాకు హృదయపూర్వక ఆశీస్సులు తెలియజేశారు. అల్లు అర్జున్ గైర్హాజరు అయినప్పటికీ ఆయన సతీమణి స్నేహారెడ్డి, అన్నా లెజినోవా, ఉపాసన తదితర కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. వేడుక ఆత్మీయ వాతావరణంలో జరిగింది. హల్దీ కార్యక్రమానికి హాజరుకాలేకపోయిన అల్లు అర్జున్, త్వరలో జరగబోయే వివాహ వేడుకకు మాత్రం తప్పకుండా హాజరవుతారని కుటుంబ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో అభిమానులు ఆ వేడుక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మెగా వారసుల పేర్లు ఖరారు.

## మనవడు, మనవరాలి పేర్ల అర్థం వెల్లడించిన చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఆయన కుమారుడు రామ్ చరణ్, కోడలు ఉపాసన దంపతులకు ఇటీవల కవల పిల్లలు జన్మించిన విషయం తెలిసిందే. ఈ చిన్నారుల నామకరణ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నామకరణం అనంతరం చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను ప్రకటిస్తూ వాటి వెనుక ఉన్న అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మనవడికి ‘శివ రామ్ కొణిదెల’, మనవరాలికి ‘అన్వీర దేవి కొణిదెల’ అనే పేర్లను ఖరారు చేసినట్లు తెలిపారు. మనవడికి పెట్టిన ‘శివ రామ్’ అనే పేరు రెండు గొప్ప భావాల సమ్మేళనమని చిరంజీవి వివరించారు. తన అసలు పేరులోని ‘శివ’ అన్న పదం అంతర్గత శక్తి, ఆధ్యాత్మికతకు సూచిక కాగా, రామ్ చరణ్ పేరులోని ‘రామ్’ అన్న పదం ధర్మం, కరుణను ప్రతిబింబిస్తుందని చెప్పారు. మనవరాలికి పెట్టిన ‘అన్వీర దేవి’ అనే పేరు దైవిక శక్తికి రూపమని, అమ్మవారి ఆశీస్సులతో ఈ పేరు నిర్ణయించామని పేర్కొన్నారు. భయంలేని స్వభావం, ధైర్యం, ఆత్మవిశ్వాసానికి ఈ పేరు సంకేతమని తెలిపారు. చిన్నారుల కొత్త జీవిత ప్రయాణానికి అందరి ఆశీర్వాదాలు ఉండాలని చిరంజీవి భావోద్వేగంగా ఆకాంక్షించారు. ప్రస్తుతం నామకరణ వేడుకకు సంబంధించిన చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి.

# లిటిల్ హార్ట్స్‌తో భారీ విజయం..



**ఎక్కువ సినిమాలు చేయకపోవడానికి ఇదే కారణమంటున్న శివానీ నాగారం**

ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై అనూహ్య విజయాన్ని అందుకున్న లిటిల్ హార్ట్స్ చిత్రంతో నటి శివానీ నాగారం ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే సమీకరణ స్థాయిని దాటడం విశేషంగా నిలిచింది. ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించిన మౌళి, శివానీ నాగారం, జయకృష్ణలకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభించాయి. ముఖ్యంగా శివానీ నటనకు మంచి గుర్తింపు వచ్చింది. చిన్న చిత్రాల ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన శివానీ, ఒకే సినిమాతో మంచి పేరు సంపాదించింది. ప్రస్తుతం ఆమె హే భగవాన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రం ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. 2024లో నటిగా మంచి ఆరంభం లభించిందని, 2025 నాటికి ప్రేక్షకుల మద్దతు పెరిగిందని, 2026లో పూర్తిస్థాయి వాణిజ్య కథానాయికగా ఎదుగుతున్నాననే భావన కలుగుతోందని తెలిపింది. తాను ఎక్కువ సినిమాలు చేయకపోవడానికి కారణం కూడా వివరించింది. “ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు, మంచి కథ ఉన్న చిత్రాల్లో నటించడమే ముఖ్యమని నమ్ముతాను. నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తాను” అంటూ స్పష్టం చేసింది. మంచి కథలు, బలమైన పాత్రలు ఉంటేనే ఒప్పుకుంటానని తెలిపింది. ప్రస్తుతం చేస్తున్న ‘హే భగవాన్’ చిత్రం గురించి మాట్లాడుతూ, ఇందులో ఓ ఆసక్తికరమైన రహస్య అంశం ఉందని, అది కథలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పింది. సినిమా మొదటి భాగంలోనే ఆ రహస్యం బయటపడుతుందని, ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలిగిస్తుందని వెల్లడించింది. ఈ చిత్రంలో తాను సంప్రదాయ కుటుంబానికి చెందిన యువతిగా కనిపిస్తానని, నటిగా ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉందని తెలిపింది. సినిమాలు, వెబ్ కథలు రెండూ సమానంగా ముఖ్యమని, ప్రేక్షకులను అలరించే పాత్రలు చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పింది. తెలుగు అమ్మాయిలు కూడా చిత్రసీమలోకి వచ్చి మంచి విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని, కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే తనకు బలమని శివానీ నాగారం పేర్కొంది.

# ఓటీటీలోనూ మెగా విధ్వంసం

## 24 గంటల్లోనే ‘మన శంకరవరప్రసాద్ గారు’ రికార్డుల వేట!




మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో వచ్చిన మన శంకరవరప్రసాద్ గారు చిత్రం థియేటర్లలో సృష్టించిన విజయోత్సాహం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ వినోదాత్మక చిత్రం ప్రేక్షకుల నుంచి అపూర్వ ఆదరణ పొందుతూ భారీ వసూళ్లు సాధించింది. దాదాపు రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి చిరంజీవి సినీ ప్రస్థానంలోనే అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. థియేటర్లలో ఘన విజయం సాధించిన ఈ చిత్రం ఇటీవల డిజిటల్ వేదికలోకి వచ్చిన తరువాత కూడా అదే స్థాయిలో ఆదరణ పొందుతోంది. ప్రముఖ డిజిటల్ వేదిక జీ5లో ఫిబ్రవరి 11న ప్రసారం ప్రారంభమైన ఈ చిత్రం కేవలం 24 గంటల్లోనే కోట్ల సంఖ్యలో వీక్షణ నిమిషాలను సాధించి కొత్త రికార్డును నమోదు చేసింది. ఒక్క రోజులోనే ఈ స్థాయి స్పందన రావడం విశేషమని వర్గాలు తెలిపాయి. కుటుంబ కథాంశం, వినోదభరితమైన సంభాషణలు, చిరంజీవి నటనకు అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. థియేటర్లలో విజయపథంలో దూసుకెళ్లిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ వేదికలపై కూడా అదే జోరు కొనసాగించడం విశేషంగా మారింది. మెగాస్టార్ మాయ వెండితెరతో పాటు ఇంటి తెరలపై కూడా తగ్గలేదని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY,** and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.NO 1-32 Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252, Published at H.NO 1-32, Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252., **EDITOR : POLOJU SRINIVASA CHARY. RNI NO : TGTEL/25/A0305,** Cell : 9985389183., **Email id : vaarthavedhikasurya.yadadri@gmail.com**